తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల

శనివారం, 12.10.2024 | పేజీలు : 08

Follow :





## నాయకులు, అధికారులు ప్రజల జీతగాళ్ళు

- రాజకీయాలు కేవలం ఎన్నికల్లో మాత్రమే..
- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి
- గందరగోళంగా చెక్కుల పంపిణీ

**ఆర్మూర్(జనంసాక్షి):**నాయకులైన, అధికారులైన ప్రజలకు జీతగాళ్లే అని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అభి వర్ణించారు.ఆర్మూర్ పట్టణంలో క్షత్రియ ఫంక్షన్ హాల్లో ఆర్మూర్, ఆలూరు మండలాల అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కాస్త గందరగోళంగా మారింది.రాజకీయాలు కేవలం ఎన్నికల్లో మాత్రమేనని, నాయకులు అందరూ ప్రజల కోసమే పని చేయాలని అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసే వారిని గుర్తించి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని చెప్పారు.ప్రజల డబ్బు పన్ను రూపంలో వసూలు చేసి, తిరిగి పథకాల రూపంలో ప్రజలకు ప్రభుత్వాలు అమలు చేస్తాయన్నారు.విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ సుంకేట్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశారన్నారు. రైతులకు రుణమాఫీ, విద్యుత్తు జీరో బిల్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం తదితర హామీలను నెరవేర్చారన్నారు.కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో ఆలస్యం జరుగుతున్న వాటి సుసాధ్యం చేస్తామన్నారు. అదేవిధంగా నియోజకవర్గం లోని సుమారు 34 మంది కల్లుగీత కార్మికులకు తాటి వనాలు ఎక్కే రక్షణ కిట్లు పంపిణి చేశారు.

**ప్రోటోకాల్** రగడ..

ప్రభుత్వం ఏర్పాటుచేసిన చెక్కుల పంపిణీలో నియోజకవర్గ ఎమ్మెల్యే పేరు చిత్రం మాత్రమే ఉండడంతో మున్సిపల్ చైర్మన్ వన్నెలదేవి లావణ్య, కౌన్సిలర్లు అధికారుల తీరుకు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగారు. ప్రోటోకాల్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఫ్లెక్సీలో ఎమ్మెల్యే చిత్రంతోపాటు మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు వహిస్తున్న చిత్రం వేయాలి. కాంగ్రెస్ కౌన్సిలర్ ఆకుల రాము, బిఆర్ఎస్ కౌన్సిలర్ లింబాద్రిగౌడ్ ససేమిర ఒప్పుకోక పోవడంతో మున్సిపల్ చైర్మన్ ఫ్లెక్సీని తిరిగి తెప్పించి పెట్టించారు.దీంతో అక్కడున్న కౌన్సిలర్లు శాంతించారు. మున్సిపల్ చైర్మన్ లావణ్య మాట్లాడు తుండగా కాంగ్రెస్ పార్టీ ప్రస్తావన తీసుకురావడంతో ఎమ్మెల్యే సభ వేదికను దిగేందుకు ప్రయత్నించారు.దీంతో విత్తన అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి జోక్యం చేసుకొని అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. మిగతా 2లో..



## సింగరేణి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..**

**రామగిరి, జనంసాక్షి:**సింగరేణి సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, స్థితి గతులు తెలియజేయడమే కాకుండా, ఉజ్వల సింగరేణి కోసం రూపొందిస్తున్న భవిష్యత్తు ప్రణాళికలపై ఉద్యోగులకు పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తూ, పని తీరు మెరుగుపరచాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా రామగుండం-3 ఏరియాలోని ఓ.సి-1, ఓ.సి-2, సి.హెచ్.పి., కమ్యూనిటీ హాలులో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతితో పాటు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు సాధించిన బొగ్గు, విద్యుత్ ఉత్పత్తి, వ్యయం, లోటుపాట్లు, ఉద్యోగుల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ల సందేశాలు వీడియో ద్వారా అందించారు. ఓ.సి-2లో నిర్వహించిన సామూహిక విందు భోజనాల కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమ, ఎలక్ట్రానిక్స్ అండ్ మిగతా 2లో..

## ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టు సందర్శించిన ఆర్ఈడీ..

**గోదావరిఖని, జనంసాక్షి:**



ఎన్టీపీసీ రామగుండం-తెలంగాణ ప్రాజెక్టులను రీజినల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ (ఆర్ఈడీ) ప్రేమ్ప్రకాశ్ సందర్శించారు.రామగుండం..తెలంగాణ ప్లాంట్తో సందర్శన ప్రారంభమైంది.అనంతరం క్వార్టర్స్ను ప్రేమ్ప్రకాష్ ఆగస్టులో కేదార్ రంజన్ పాండు సమక్షంలో ప్రారంభించారు.తర్వాత కాకతీయ ఫంక్షన్ హాల్లో దక్షిణ ప్రాంత రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ఈడీ), రామగుండం..తెలంగాణ ఉద్యోగుల కోసం ఇంటరాక్షన్ సమావేశం ఏర్పాటు చేశారు.ప్రేమ్ప్రకాష్, దక్షిణ్ దీపాంజలి మహిళా సమితి అధ్యక్షురాలు, మీను బాత్రా ప్రెసిడెంట్ డాక్టర్ చిన్మయి దాస్తో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు స్వాగతం పలికారు.కార్యక్రమంలో ఉద్యోగుల భార్యలు మిగతా 2లో..

## మహిషాసురమర్ధినిగా దుర్గమ్మ దర్శనం

- మహాశక్తి ఆలయంలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
- చివరి రోజు కావడంతో పోటెత్తిన భక్తులు,భవానీ స్వాములు





**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం (9వ రోజు) మహి షాసురమర్ధిని రూపంలో దర్శనమిచ్చారు. దేవీ దర్శనం కోసం ఉదయం నుంచి సాయంత్రం దాకా భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భవానీ మాత శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రుద్ర సహిత చండి హోమం నిర్వహించారు. అనంతరం సంజయ్ ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. తనని కలవడానికి వచ్చిన పార్టీ శ్రేణులను కలిసి ముచ్చటించారు. అభిమానులతో సెల్ఫీలు దిగారు. సాయంత్రం ఆలయ అవరణలో నిర్వహించిన మహిషాసుర వద కార్యక్రమంలో పాల్గొననున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ జాతీయ నాయకులు అభయ్ పాటిల్ మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్నారు.

### ముగిసిన బండి భవానీ దీక్ష

**మహిషాసుర వధలో పాల్గొన్న కేంద్రమంత్రి**
**హాజరైన మంత్రి పొన్నం**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 11 రోజులుగా చేపట్టిన భవానీ దీక్ష నేటితో ముగిసింది. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో నిర్వహించిన మహి షాసుర వధ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా నిప్పు అంటించి మహిషా సురుడిని అగ్నికి అహుతి చేశారు. విజయదశమి పర్వదినం సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మహాశక్తి ఆలయానికి వచ్చి బండి సంజయ్తో కలిసి దాండియా కార్యక్రమాలను వీక్షించారు.







## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

### ముగింపు పూజలో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి దంపతులు

**కామారెడ్డి(జనంసాక్షి):**నవరాత్రి ఉత్సవాలు బాగా శుక్రవారం 9వ రోజు పూజలు నిర్వహించారు అలంకరించి జూ తుది పూజకు ఏర్పాటు చేశారు జనగామ గ్రామానికి సంబంధించిన ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి దంపతులు ఈ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అనంతరం అమ్మవారికి బల్బుజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పేద పండితుల మంత్ర చర్ల మధ్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు అమ్మవారికి ఘనంగా తుది పూజలు నిర్వహించారు నవరాత్రులు పూర్తిగా ముగించుకొని ఆఖరి రోజున బలిదాన కార్యక్రమానికి దంపతులను ఆహ్వానించి బలి దాన పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్ట శ్రీనివాస్, వెంకట్రాం రెడ్డి, జీవన్ రెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, రామచంద్రం, శేఖర్, బాబురెడ్డి,సంతోష్ రెడ్డి,, ఎల్లం,హనుమత్ రెడ్డి, కాశిరెడ్డి, దినేష్, తదితరులుపాల్గొన్నారు.

## దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవికుమార్...



జమ్మికుంట, అక్టోబర్ 11 (జనం సాక్షి):దసరా పండుగను ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ మోత్కులగూడెం గ్రామ ప్రజలకు సూచించారు. శుక్రవారం మోత్కులగూడెం గ్రామం లో గ్రామ పెద్దలు, ప్రజలతో సిఐ సమావేశం నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిఐ తెలిపారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అనవసరమైన గొడవలకు తెరలేపిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని సిఐ సూచించారు. ప్రజలందరూ కూడా ప్రశాంతమైన వాతావరణంలో దసరా పండుగ నిర్వహించుకొని మిగతా వారికి ఇబ్బంది కలగకుండా సంతోషంగా ఉండాలని సిఐ రవికుమార్ తెలిపారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి సారంగం, బిట్ల మోహన్, పొనగంటి విజయ మల్లయ్య, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు

మంథని, (జనంసాక్షి) :పట్టణంలో మహాలక్ష్మి దేవాలయంలో మహాలక్ష్మి అమ్మవారినీ, లలితమ్మవారి దేవాలయంలో లలిత అమ్మవారిని శుక్రవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ని శాలువాతో ఆలయ అర్చకులు సన్మానించారు.



# కన్నుల పండువగా ఆర్ఎస్ఎస్ పథ సంచలన్

**విజయదశమి ఉత్సవము**

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై 99 సంవత్సరాలు గడిచి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విశేష సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నుస్తులాపూర్ లో పథసంచలన్ (రూట్ మార్చ్) కార్యక్రమాన్ని, విజయదశమి ఉత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా ప్రచార ప్రముఖ్ గికూరి శ్రీనివాస్ జి మాట్లాడుతూ... రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జన్మ శతాబ్ది 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భ మిదన్నారు. 1925 సంవత్సరంలో విజయదశమి



రోజున డాక్టర్ జి ఆర్ ఎస్ ఎస్ ను ఏర్పాటు చేశారన్నారు. ఆర్ఎస్ఎస్ జాతీయ వాద సంస్థని, మాతృభూమి, దేశం కోసం సేవ చేసే ఏకైక సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ అని అన్నారు. ఈ ఆర్ఎస్ఎస్ బాధ్యులు కుమార్ జి, నర్సింగ్ జి, సంపత్ జి, పుల్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

### ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్..

గోదావరిఖని, జనంసాక్షి: శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ జీడికే 11 ఇంక్లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా కార్మికులకు వడ్డించడం జరిగింది.సింగరేణి కార్మిక వర్గంకి కాంగ్రెస్ ప్రభుత్వం లో 33% లాభాల వాటా ప్రకటించి కాంటాక్ట్ కార్మికులకు చరిత్రలో లేనివిధంగా 5000 రూపాయలు ఇచ్చింది అని చెప్పడం జరిగింది 11 ఇంక్లైన్ కార్మికులకు ప్రధాన సమస్య డ్యూటీకి వెళ్ళే రోడ్డు మార్గమును శాశ్వతంగా రోడ్డు ఏర్పాటు చేసి త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది..సింగరేణి కార్మికుల ఆశీర్వాదంతోనే భారీ మెజార్టీతో నేను విజయం సాధించనని మీకు ఏ కష్టం



వచ్చినా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పడము జరిగిందీ. సింగరేణి సంస్థ పురోగతి ఉజ్వల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది అమ్మవారి ఆశీస్సులతో రామగుండం ప్రజానీకం సింగరేణి కార్మిక కుటుంబాలు సంతోషంగా ఉండాలని కోరారు.సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు అందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలుపడం జరిగింది..ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగరేణి అధికారులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగన్నపేటలో ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



గంభీరావుపేట(జనంసాక్షి):లింగన్నపేట గ్రామంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాధాకృష్ణ నివాసంలో శ్రీ అమ్మవారి పూజా కార్యక్రమంలో చండీయాగం లో పాల్గొన్నారుమండల అధ్యక్షులు యండి హమీద్ బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జి దొమ్మాట నరసయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి డైరెక్టర్ యండి అజామ్ జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి లింగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాస శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ చంద్రం తాజుద్దీన్ శంకర్ రాజనర్సింహారెడ్డి రాజనర్సు శ్రీనివాసు బాలయ్య సీనియర్ నాయకులు రాజులు బంగ్లా రాజు గౌడ్ రాజబోయిన లచ్చయ్య కూడెల్లి లక్ష్మణ్ గణేష్ అస్మిరా భాస్కర్ నాంపల్లి మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు పురోహితులు పాల్గొన్నారు

## తండ్రి మృతి బాధను దిగమింగి ఉద్యోగం సాధించిన యువకుడు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**

తండ్రి ఎన్కౌంటర్లో మృతి చెందినా తల్లి సహకారంతో టీచర్ ఉద్యోగం సాధించిన యువకుని గాద ఇది.కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన గాండ్ల నవీన్ కష్టపడి చదివి డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాడు మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు, గాంధారి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సర్వపూర్ సత్యంరావు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన నవీన్ పుట్టిన కొద్ది రోజులకే తండ్రి మిలటెంట్ గా పనిచేసి దళం లో కలవడానికి వెళ్లి సంగోజిపేట ఎన్కౌంటర్లో మృతి చెందాడు. ఆనాటి నుంచి తల్లి కూలినాలి చేసి కొడుకును ప్రయోజకునిగా చేయాలనే పట్టుదలతో ప్రోత్సహించగా నవీన్ ఉపాధ్యాయ పోస్టు అందుకోగలిగాడు. ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. యువకున్ని పలువురు అభినందించారు. పద్మాజివాడి పాల కేంద్రం అధ్యక్షుడు ఎర్రవతి గంగారెడ్డి.మాలిష్ భూమ్‌రావు, ముదేగామ గంగారెడ్డి, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పేదరికంలో మెరిసిన ఆణిముత్యాలు

**శంకరపట్నం(జనంసాక్షి):**

కేశవపట్నానికి చెందిన జూల వేణుగోపాల్ డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాడు. తండ్రి శ్రీనివాస్ హమాలి తల్లి వెంకట్ లక్ష్మి వ్యవసాయ కూలీ అయినప్పటికీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పేదరికం జయించి ఉద్యోగం





సాధించాడు. ఇదే గ్రామానికి చెందిన గొడిశాల ప్రశాంత్ 72.27 మార్కులతో ఎస్జీటీగా ఉద్యోగం సాధించాడు. ప్రశాంత్ తండ్రి తిరుపతి మిల్లులో కార్మికులు తల్లి దినసరి కూలీ అయినప్పటికీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పేదరికం జయించి ఉద్యోగం సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరిరువురు ప్రభుత్వ కొలువులు సాధించడంతో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## నాయకులు, అధికారులు ప్రజల జీతగాళ్ళు

చెక్కుల పంపిణీ సభా వేదికలో ఎంఐఎం కౌన్సిలర్ జహీర్ అలీ గతంలో పంపిణీ చేసిన చెక్కులు చెల్లుబాటు కాక ఆలస్యం జరగడంతో తిరిగి వెళ్ళిపోయాయని ప్రశ్నించారు. ఇందుకు సమాధానంగా ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయాన్ని ఎందుకు తీసుకురాలేదని ముఖాముఖిగా అడిగారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లడం కాదని, ఎమ్మెల్యేగా నా దగ్గరికి వచ్చి అడగాలని వారికి హితవు పలికారు. ఆర్మూర్ఓల్డ్ సిటీ కాదని తన నియోజకవర్గంలో మత రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. లబ్ధిదారులు, కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను, కౌన్సిలర్లు ఇంతియాజ్, జనార్ధన్ రాజు, బారడ్ రమేష్, బాదాం రాజ్ కుమార్, ప్రసాద్, అతిక్, ఫయాజ్, తాసిల్దార్ లు హరీష్ రావు, ఆలూర్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు విజయ్, ము న్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, బిజెపి పట్టణ మం డల అధ్యక్షులు ఉదయ్, రోహిత్‌రెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సింగరేణి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

కమ్యూనికేషన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక గతంలో ఎన్నడూ లేనంతగా 2023-24 ఆర్థిక సంవత్సరం లాభాల వాటా ఉద్యోగులకు పంచడంతో పాటు, కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా 5000 రూపాయల బోనస్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉద్యోగులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. విశిష్ట అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ గత సంవత్సరం సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించినందుకు ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, ఎం.రామచంద్రారెడ్డి, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్, ఐఈడి డీజీఎం కె.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, రొడ్డ బాపు, మాజీ జెడటిసి చొప్పరి సదానందం, వనం రామచంద్రరావు, ఆరెల్లి కొమరయ్య, ముస్త్యాల శ్రీనివాస్, తీగల సమ్మయ్య, కొప్పుల గణపతి, తులసి రామ్ గౌడ్, సందవేన కుమార్. రాజ్ కుమార్ ఇతర అధికారులు, ఉద్యోగులు,కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టు సందర్శించిన ఆర్ఈడీ..

కొత్త నైపుణ్యాలను పెంపొందించడంలో..వారి వ్యక్తిగత వృద్ధిని పెంపొందించడంలో మహిళా క్లబ్ ముఖ్యమైన పాత్రను మీను బాత్రా హైలైట్ చేశారు. క్లబ్‌లో చేరడానికి తమ భాగస్వాములకు మద్దతు ఇవ్వాలని ఆమె ఉద్యోగులందరినీ ప్రోత్సహించింది.కేదార్ రంజన్ పాండు, ప్రేమ్ ప్రకాష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మీను బాత్రా వారి ఉనికి కోసం, ప్రత్యేకించి నవరాత్రుల శుభ సందర్భంగా. శ్రీ ప్రేమ్ ప్రకాష్ యొక్క విశిష్ట ప్రయాణాన్ని ప్రతిబింబించే అవకాశాన్ని కూడా అతను ఉపయోగించుకున్నాడు.ప్రేమ్ ప్రకాష్ తన ప్రసంగంలో, టీమ్ రామగుండం యొక్క ప్రయత్నాలను ప్రశంసించారు.వారి అంకితభావాన్ని కొనసాగించడానికి ఉద్యోగులను ప్రేరేపించారు.ఈ ఏడాది 40 ఏళ్ల కార్యాచరణ నైపుణ్యాన్ని సాధించినందుకు బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమం సన్మాన కార్యక్రమంతో ముగిసింది, ఇక్కడ ప్రేమ్ ప్రకాష్. మీను బాత్రాను, కేదార్ రంజన్ పాండు, డాక్టర్ చిన్మోయి దాస్, హెచ్ఆర్ (సౌత్) రీజినల్ హెడ్ పాణిగ్రాహి, సీనియర్ సభ్యులు,యూనియన్‌లు, అసోసియేషన్‌ల ప్రతినిధులు సత్కరించారు.ఈ సమావేశానికి 200 మందికి పైగా ఉద్యోగులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చిరస్మరణీయమైనది.పిటిఎస్‌లోని ఆయుష్ వాటిక వద్ద చెట్ల పెంపకంతో కార్యక్రమం ముగిసింది.

# ముఖ్యమంత్రి కాటన్ పరిశ్రమపై దృష్టి సారించాలి

## కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక




**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 11 (జనం సాక్షి)**సిరిసిల్ల అంటేనే చేనేత కళాకారులకు నిలయమని ప్రపంచానికి సాటి చెప్పిన ఘనత కలిగిన సిరిసిల్లాను తప్పుదారి పట్టించే విధంగా కొందరు అధికారులు తమ స్వార్థం కొరకు పై అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తున్నారని, కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ నాయకులు కట్టెకోల లక్ష్మీనారాయణ, గౌడ వాసులు అన్నారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేతన్నల ఉపాధి కోసం ప్రభుత్వం చీరల తయారీకి రూపకల్పన చేసిందని దీనిని స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడున్న కొందరు అధికారులు తమకనుకూలంగా ఉన్న స్వార్థ పెట్టుబడిదారులకు మద్దతునిస్తూ పాలిస్టర్ లోనే చీరను అందించాలని నిర్ణయించినట్లు సమాచారం అందిందన్నారు. సిరిసిల్లలో గత 50 సంవత్సరాలుగా నడుస్తున్న కాటన్ పరిశ్రమను దెబ్బతీసే విధంగా దౌర్జన్యంగా కొందరు చర్యలు చేపట్టి సీఎం రేవంత్ రెడ్డికి తప్పుడు సమాచారం అందించారన్నారు. గత ఏడు సంవత్సరాల కాలంగా కాటన్ వస్త్రోత్పత్తిని భ్రష్టు పట్టించారన్నారు. అధికారులు కాటన్ వస్త్రోత్పత్తి ఎక్కడుందని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. చేనేత నుండి పరిణామక్రమంగా కాటన్ వస్త్ర ఉత్పత్తి వచ్చి 50 సంవత్సరాలు గడిచిందని వివరించారు. అధికారుల స్వార్థపూరిత చర్యల వల్లే కొంతమందికి లబ్ధి చేకూరుతుందన్నారు. కాటన్ కార్మికులు నడపలేరని వారిపై అపవాదు వేయవద్దని, వారు కళాకారులు నడిపించగల సత్తా వారిలో ఉందని తేల్చి చెప్పారు. వార్పిన్ కార్మికులకు ఉపాధి ఉండదని కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని బతుకమ్మ చీరలు రాకముందు పరిస్థితి 100 మంది పాలిస్టర్ వార్పిన్ కార్మికులు ఉంటే 500 మంది సైజింగ్ వార్ప ర్స్ ఉండేవారని తెలిపారు. కార్మికులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కాటన్ ఉత్పత్తి జరగాలన్నదే మా ప్రధాన ఉద్దేశం అని అన్నారు స్థానిక అధికారులు పై అధికారులకు ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం అందించాలని కాటన్ తోనే మనుగడ ఉంటుందన్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట ఏడు సంవత్సరాలుగా పాలిస్టర్ పైనమాత్రమే బతుకమ్మ చీరల తయారు చేయవచ్చని, కాటన్ నడవదన్న ఉద్దేశంతో పాలిస్టర్ వాళ్లకే మొత్తం ఆర్డర్స్ ఇచ్చి దీనిపై ఆధారపడిన సైజింగ్ లు డయింగ్ లు నడవకుండా చేశారన్నారు. సైజింగ్ లు డైయింగ్ లు నడవకపోవడంతో అనేక ఇబ్బందుల్ని కాటన్ పరిశ్రమ ఎదుర్కొందన్నారు. 32 సైజింగ్ లకు గాను నామమాత్రంగా 12 సైజింగ్ లు మాత్రమే ఉన్నాయన్నారు. దీంతో కాటన్ ఉత్పత్తిదారులు బజారున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాటన్ పాలిస్టర్ మిళితమైతేనే చీర నాణ్యత ఏర్పడుతుందని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం మహిళా సమైక్య సంఘాల సభ్యులకు సంవత్సరానికి రెండేసి చీరలు ఇస్తున్నప్పుడు కొంతమేర కాటన్ మిళితమైన చీర, మరోటి పాలిస్టర్ చీర ఇచ్చినా అభ్యంతరం లేదన్నారు. అటు కాటన్ పరిశ్రమ, ఇటు పాలిస్టర్ పరిశ్రమ మనుగడ కొనసాగుతుందని కాటన్ వస్త్రోత్పతి జరగడానికి ఆస్కారం ఉంటుందని కార్మికులకు పూర్తిస్థాయిలో ఉపాధి దొరుకుతుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అధికారులు స్పందించి కాటన్ వస్త్ర పరిశ్రమ నిలదొక్కుకునేలా గత పునర్వైభవం చాటుకునేలా సిరిసిల్ల ఒక హబ్ గా మార్చాలని కోరారు. కాటన్ పరిశ్రమలను ఆదుకునే విధంగా చీరల ఆర్డర్స్ అందించాలని లేనిచో కన్వీనర్ గా గౌడ సురేష్, కో కన్వీనర్ పిస్క మధుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక కాటన్ జేఏసీ నాయకులు కన్వీనర్ గౌడ సురేష్, కో కన్వీనర్ పిస్క మధు,గాజుల రవి, తాటిపాముల దామోదర్, గౌడరాజు, గెంట్యాల గోపి, కోడం అశోక్, చిలుక రాజేశం, కోడం శ్రీనివాస్, ఆనంద్ బాబు, రాజేంద్రప్రసాద్, గుజ్జేరవి, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి ని దర్శించుకున్న ప్రభుత్వ విప్



రుద్రంగి అక్టోబర్ 11 (జనం సాక్షి) రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా రుద్రంగిలోని మహాలక్ష్మి వీధిలో కొలువు దీరిన దుర్గామాతను శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.... దుర్గ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో లో విద్యనభ్యసించి ఉపాధ్యాయులుగా ఎంపిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కేంద్రంలో గల శాఖ గ్రంథాలయంలో విద్యనిభ్యసించి డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించిఉపాధ్యాయులుగా ఎంపిక య్యారు. కాముని స్వాతి. స్వప్న. లను శాఖ గ్రంథాలయం తాడు వా యిలో. శుక్రవారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో. తాజా మాజీ సర్పంచ్ బండారి సంజీవ్. తాజా మాజీ మండల ఉపాధ్యక్షులు. ముధం నరసింహులు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మెట్టు రామచంద్రం. కరుణాకర్. చంద్రమౌళి. నర్సింలు. జీ నరసింహులు. గ్రంథాలయ స్థల దాత. బిక్కన్ రావు. గ్రంథాలయ శాఖ ప్రతినిధి రాజలింగం పాల్గొన్నారు. గ్రామానికి చెందిన బూరుగుపల్లి ధరణి. క్రీడా పాఠశాలకు. ఎంపీక కావడంతో. ఆమెను సైతం సన్మానించారు.

## కామారెడ్డి లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు సద్దుల బతుకమ్మ పండగ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్ర ˇమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ సందడి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంట్లో బతుకమ్మ సంబరాలు చేసుకుంటారన్నారు. బొడ్డెమ్మతో మొదలుకొని ఎంగిలిపువ్వ బతుక ˇమ్మ, సద్దుల బతుకమ్మ.ఇలా దేని ప్రత్యేకత దానిదే ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా రంగు రంగుల పూలతో ప్రతి అడపడుచు ముందుంటున్నారు. వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓడేడ్ గ్రామంలో కబడ్డీ పోటీలు



**ముత్తారం(జనంసాక్షి )** విజయదశమి వేడుకల సందర్భంగా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో కబడ్డీ గ్రామ స్థాయి టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కబడ్డీ టోర్నమెంట్ నిర్వాహకులుగా మాజీ సర్పంచ్ సిరికొండ బక్కరావు, గ్రామ నాయకులతో కలసి నిర్వహించారు. ఈకబడ్డీ గెలుపొందిన వారికీ మొదటి బహుమతితొ పాటుగా 5000/- నగదు బహుమతి గెలుపొందగా రెండవ బహుమతి వారికి 3000/- నగదు బహుమతులను అందజేశారు అదేవిధంగా కబడ్డీ జూనియర్ విభాగంలో పాల్గొన్న నాలుగు జట్లకు 1000 రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కబడ్డీ శరీర దారుఢ్యానికే కాకుండా మానసికోల్లాసానికి, ఐక్యూ లెవెల్ పెంచడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ పోటీల ఆటగాళ్లకి నూతన పరిచయం ఏర్పడి స్నేహభావం పెరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భాను కుమార్, రవీందర్ రావు అల్లాడి శ్రీనివాస్, దివాకర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

## కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతి రక్షక కవచ కిట్ పై దాదాపు 9 వేల రూపాయలు ఖర్చు చేసి సబ్సిడీపై పూర్తి ఉచితంగా గౌడ సోదరులకు అందిస్తుందని, చెట్టు పై కల్లు తీసేందుకు వెళ్లినప్పుడు ఈ కిట్ ఉపయోగించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని, ప్రతి గౌడ సోదరుడు ఈ కిట్ ను వినియోగించాలని అన్నారు. చెట్టు పైకి ఎక్కి కళ్ళు తీసే గౌడ సోదరులను గుర్తించి కాటమయ్య రక్షక కిట్లను ముందుగా పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.

## ఉచిత ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రంని ప్రారంభించిన డాక్టర్ శంకర్



**ముస్తాబాద్ అక్టోబర్ 11 ( జనం సాక్షి)**పట్టభద్రుల ఎన్నికల ఓట్లు నమోదు చేసుకోవడానికి ఉచితంగా పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రమును పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ డాక్టర్ చింతాజీ శంకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ నేను ప్రభుత్వ ఉద్యోగిగా గజ్వేల్ డిగ్రీ కళాశాల లో పనిచేస్తున్నానని నిరుద్యోగ పట్టభద్రుల ఉద్యోగుల సమస్యలు సర్వం తెలిసిన వ్యక్తినని నాకు ఓటేసి గెలిపిస్తే సమస్యలన్నిటిని పరిష్కారిస్తానని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా నిరుద్యోగ యువతీ యువకులకు ఎన్నో కోచింగ్ సెంటర్లను ఉచితంగా పెట్టి పుస్తకాలను కూడా పంపిణీ చేశానన్నారు. పట్టభద్రులు ఉద్యోగస్తులు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం నాయకులు ఎల్లమల లక్ష్మణ్, వడ్లకొండ చంద్రం, బీసీ నాయకులు కదిరి స్వామి గౌడ్, శ్రావణ్ రావు రాచర్ల వెంకన్న ,రాజేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్దిని అవతారంలో దేవీ దర్శనం



**రాయికల్ అక్టోబర్ 11 (జనం సాక్షి):** రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ వారి ఆధ్వర్యంలో మరియు సంఘమిత్ర శివాజీ యూత్ వారి ఆధ్వర్యంలో. దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా,శుక్రవారం రోజు దుర్గాదేవి మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనం ఇచ్చింది.ఈ అవతారంలో అమ్మవారు మహిషాసురుడిని సంహరించి ధర్మాన్ని స్థాపించిన విజయాన్ని సూచిస్తుంది .నవరాత్రి తొమ్మిదవ రోజు,మహర్నవమి సందర్భంగా దుర్గాదేవిని మహిషాసుర మర్దిని రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంలో భక్తులు వడపప్పు, పులిహోర, పానకం వంటి ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు. మహిషాసుర మర్దిని స్తోత్రం మరియు ఇతర పూజా కైంకర్యాలతో అమ్మవారిని ఆరాధించారు.ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భవాని దీక్ష స్వాములు, మహిళలు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు

## బీపీఎల్ సీజన్ 07 క్రికెట్ పోటీల విజేత యస్ఆర్ నైట్ రైడర్స్



రాయికల్ అక్టోబర్ (జనం సాక్షి):రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిసాయి నాలుగు ప్రాంచైజీలు జెసి వారియర్స్, జిఎమ్ సిక్సర్స్, యస్ఆర్ నైట్ రైడర్స్, 2008-09 డ్రీం ఛాంపియన్స్, పోటీలో తలపడగా యస్ఆర్ నైట్ రైడర్స్ విజేత గా నిలిచింది. 2008-09 డ్రీం ఛాంపియన్స్ ద్వితీయ బహుమతి సాధించింది. యస్ఆర్ నైట్ రైడర్స్ జట్టు విజయం పట్ల ప్రాంచైజీ ఓనర్ సోమ రమేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్ఐ సుధీర్ రావ్ మాట్లాడుతూ, యువత,విద్యార్థులు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థలకు, బానిస అవ్వకుండా ఆటలలో, చదువులో రానించి మంచి పౌరులు ఎదగాలని, డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి భాద్యత అనే మోటో తో టోర్నమెంట్ నిర్వహించడాన్ని అభినందించి,విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ ఎస్ఐ రవీందర్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్,వైస్ ఎంపిపి మహేశ్వర్ రావ్, గుర్రం మహేందర్ గౌడ్,సోమ రమేష్ రెడ్డి, పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి,మామిడాల నాగరాజు, కటుకం మధుసూదన్,ఆర్గనైజర్స్, రవిష్ రెడ్డి,సత్య, దివాకర్, హరీష్,మరియు క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల మనుగడకు అంకితభావం తో విధులు నిర్వహించండి



**రాయికల్ అక్టోబర్ 11(జనం సాక్షి):**మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు.డియస్సీ-2024 ద్వారా నూతనంగా నియామకం కాబడిన రాయికల్ మండలం లోని 23 మంది ఉపాధ్యాయులకు అధ్వర్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అభినందనల కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు మాట్లాడుతు ప్రభుత్వ బడుల మనుగడకు నూతన ఉపాధ్యాయులు అంకితభావం తో విధులు నిర్వహించాలని ప్రభుత్వ బడుల లోనే నాణ్యమైన విద్య అందుతుందని రుజువు చేసే విధంగా పని చేసి ,మంచి విద్యా ఫలితాలను రాబట్టాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు గా విచ్చేసిన పీఆర్టీయు జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపెల్లి ఆనందరావు గారు మాట్లాడుతు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి గల సంఘం పీఆర్టీయు అని ఇప్పుడు ఉపాధ్యాయులు పొందతున్న సౌకర్యాలు పీఆర్టీయు పని తనం వలనే అని అన్నారు.భవిష్యత్తులో క్షుద ఉపాధ్యాయులు సంక్షేమం బాధ్యత తమదేనని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నూతన ఉపాధ్యాయులు తమ ఉద్యోగం కొరకు పడిన కష్టాలను పంచుకున్నారు. ఈ ఉద్యోగాలు రావడం పట్ల వారు సంతోషం తెలిపారు. ఆనంతరం 23 మంది నూతన ఉపాధ్యాయులకు యంఈఓ మరియు ఆనందరావు లు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల శాఖ అధ్యక్ష ,కార్యదర్శులు అంతడుపులు గంగారాజం,రాపర్తి నర్సయ్య ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ , బొమ్మకంటి రవికుమార్ ,రాష్ట్ర కార్యదర్శులు గాజెంగి రాజేశం, లక్కడి రాజరెడ్డి, తాటిపెల్లి వేణుగోపాల్ , మిట్టపెల్లి రాజేందర్ రావు ,రాజ్ మహ్మద్ ,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి దొంతి సతీష్ ,మండల నాయకులు అభయ్ రాజ్ ,ఉసుకోల రాము,సిలివేరి రమేష్ చిలివేరి విజయ్ ,ద్యావనపెల్లి సురేందర్ ,మాచర్ల మహేష్ ,ఎలిగేటి ,నరేష్ మరియు నూతన ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## మా అవ్వ పాడిన సద్దుల బతుకమ్మ పాటల పుస్తకం పుస్తకావిష్కరణ



**ముస్తాబాద్ అక్టోబర్ 11 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో రెడ్డి సంఘం భవనంలో అవ్వ పాడిన సద్దుల బతుకమ్మ పాటలు పుస్తక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఆవిష్కర్త చేసిన ఆర్ డి ఓ రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, శంకరయ్య గారి తల్లి జనపాల లక్ష్మమ్మ లస్మవ్వ జ్ఞాపక శక్తి అమోఘం 150 పేజీలలో మూడు కథలు అంటే అంత అంశాన్ని జ్ఞాపకంతో పాడడం సామాన్య విషయం కాదు అందుకే ఆ తల్లికి నా నమస్కారం. తల్లి పాడిన పాటలను గ్రంథస్తం చేయడం వారికి అంకితం చేయడం తల్లిదండ్రి పట్ల వారి కి ఉన్న గౌరవానికి నిదర్శనం అన్నారు. పూర్వ సర్పంచి మాట్లాడుతూ శంకరన్న గుర్తించి గతంలో గౌరవించామన్నారు డాక్టర్ వాసరవేని పరశురాం కూలంకషంగా పుస్తక సమీక్ష జరిపారు. వైరాగ్యం ప్రభాకర్ సాహితీవేత్త ఈ కథలో కుటుంబలో బంధాలు అనుబంధాలు పెనవేసుకొని ఉన్నాయన్నారు. డాక్టర్. జనపాల శంకరయ్య మాట్లాడుతూ మా అవ్వ వంటిదే నా ఊరు. నా జన్మభూమి. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరియసీ అన్నా శ్రీరామచంద్రుని మాటలు గుర్తుకొస్తాయి.నా ఊరంటే నాకు అంత అభిమానం కాబట్టి ఢిల్లీలో జరిగిన అంతర్రాష్ట్రీయ ఇందిరాగాంధీ అవార్డు తీసుకుంటున్న సందర్భంగా నా ఊరు పాడి పంటలకు నెలవు. ఆత్మీయతకు నిదర్శనమని గొప్పగా చెప్పాను.అంతే కాదు నా ఊరిలో నిస్వార్థంగా వైద్య సేవలు అందించిన మల్లయ్య గారి గురించి కథ సాహిత్యంలో చెరగని ముద్ర వేసి వేసింది. ఇప్పుడు అదే కథ నవలగా రాబోతుంది. ఇంకను మన ఊరి బాగోగుల కోసం ఊరులో పచ్చతనం ఎప్పటికీ పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని కోరుకున్న చాకలి వీరన్న చరిత్ర రాస్తున్నాను. మన ఊరు పండితులకు కవులకు నెలవు. అష్టావధానం వేంకట నరసింహాచార్యులు, మహాకవి ఆచి వెంకటాచార్యులు, వారి శిష్యుడిని నేను. నవలా రచయిత వేణుగోపాలరావు న్యాయవాదిగా గొప్ప పేరు ఉన్నవారు. ఈ తరంలో డాక్టర్ గుండం బాలరాజు, బండ నరసయ్య ఇంజనీర్ నాకు తెలియని వారు అభివృద్ధి చెందినవారు ఉన్నారు. ఇది మన ఊరి ప్రత్యేకతలు. పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి మా నాన్నమ్మ నాన్నగారి పేరుమీద ప్రతిభ అవార్డులు ఇస్తున్నాం ప్రతి సంవత్సరం. కోడం నారాయణ అధ్యక్షత వహించారు వెంగళ లక్ష్మణ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు గుండెల్ని వంశీ, మందాడి వెంకట్ రెడ్డి గోపాల్ రెడ్డి కవులు పాల్గొన్నారు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య పండిత పరిషత్ ఆర్ యు పి పి జిల్లా అధ్యక్షులు స్థానిక ఎస్సై గణేష్, వెంకటయ్య, కుటుంబ సభ్యులు ఉమామహేశ్వర్ ,లక్ష్మి, గంగా వినయ్ . మాజి జెడ్పిటిసి గుండం నరసయ్య మాజి ఎంపీటీసీ క్రాంతి కుమార్, నక్కదసరి రవి, విలేజ్ డెవలప్మెంట్ అధ్యక్షులు, సతీష్ చందర్ రావు, కుంబాల మల్లారెడ్డి, తదితరులు కుల సంఘాల అధ్యక్షులు పాల్గోన్నారు

## పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాణి పాలకవర్గం పదవి బాధ్యతలు



**ముస్తాబాద్ అక్టోబర్ 11 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో నూతన పాలక వర్గం బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ తలారి రాణి నర్సయ్య, వైస్ చైర్మన్ వేల్మల రాంరెడ్డి, డైరెక్టర్లు సుద్దాల రాజయ్య, క్యారం రాజు, మామిండ్ల శ్రీకాంత్, బద్దిపడిగే ప్రతాప్ రెడ్డి, నల్ల బుచ్చయ్య, రాగం కొమురయ్య, లకావత్ మున్యానాయక్, సారగొండ రాంరెడ్డి, కదిరె సత్యగౌడ్, బొప్ప మారుపాక శంకర్, కుంబాల యాదగిరిరెడ్డిలు కార్యదర్శి హరిదాస్ సమక్ష్యంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాదర్శి వారికి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ కనమేని చక్రాధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ కలకొండ కిషన్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్నేని అంజన్ రావుతో పాటు పలువురు పార్టీ నేతలు నూతన పాలక వర్గాన్ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతల చైర్మన్ రాణి మాట్లాడుతూ.. అందరి సహాయసహకారాలతో మార్కెట్ కమిటిని మరింత బలోపేతం చేస్తూ%ొ% రైతుల సమస్యల పరిస్కార దిశగా ముందుకు సాగుతామన్నారు. తమకు అ వకాశం కల్పించిన కేకే మహేందర్ రెడ్డితదో పాటు పార్టీ నేతలకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా వాటర్ బాటిల్స్ పండ్లు పంపిణీ ముఖ్య అతిథిగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే



**పిట్లం,అక్టోబర్11,(జనం సాక్షి)** మండల కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు.బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన మహిళలకు ప్రముఖ వ్యాపారవేత్త పత్తి సంతోష్ సారిక దంపతులు వాటర్ బాటిల్స్,పండ్లు,చెరుకు రసం,చిన్న పిల్లలకు చాక్లెట్స్ అందచేశారు.బతుకమ్మ వేడుకల్లో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట అర్చన లక్ష్మికాంతరావ్ సతీసమేతంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే దంపతులను జుక్కల్ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు బోడ్ల శృతిరాజు శాలువాతో సన్మానించి,జ్ఞాపికను అందచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి,జొన్న మోహన్ రెడ్డి,సొసైటి ఛైర్మెన్ శపథం రెడ్డి,సురవంత్ రెడ్డి,కృష్ణారెడ్డి,మురళీధర్ గౌడ్, శివకుమార్,శ్రీనివాస్ రెడ్డి,గంగారం, రెడ్డి,భూషణ్ రెడ్డి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత వద్ద కుంకుమార్చన అన్నదానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భారత్ రోడ్ లోగల భారత్ దుర్గా సేవా సమితి దుర్గా మాత వద్ద ఉదయం కుంకుమార్చన, పూజా కార్యక్రమం ఆనంతరం మధ్యహ్నం అమ్మవారి సన్నిధిలో మహా అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కుంకుమార్చన పూజ మరియు అన్న ప్రసాద కార్యక్రమాలకు 46, 47వ వార్డుల మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకొని అన్నప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయినారు ఈ కార్యక్రమంలో బి.డి.ఎస్.ఎస్ ప్రతినిధులు గెరిగంటి లక్ష్మినారాయణ, తాటిపల్లి సునీల్, చెన్నం స్వామి, బటు హీతీష్, సాయి ఈశ్వర్, గెరిగంటి నిఖిల్, మరియు భారత్దుర్గాసేవాసమితిసభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన రైతుల సమస్యను ప్రభుత్వం పరిశీలించాలి



**గాంధారి అక్టోబర్ 11 (జనం సాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేకమందికి పేదలకు ఇండ్లు లేవని ఇళ్లస్థలాలు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. గాంధారి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. రైతు భరోసా ఎగరాకు 7500 చొప్పున ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతు భరోసా ఎక్కడ ఈ కాంగ్రెస్ ప్రభుత్వము ఏం చేస్తున్నట్టు రైతులకు సమస్యలు తీర్చకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. నూతనంగా సిపిఎం పార్టీ గాంధారి శాఖ కార్యదర్శి గా సరాఫ్ కిసాన్ రావు, ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, కమ్మరి సాయిలు, మధు, రాములు, ట్విట్టర్ రాములు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండప భవన నిర్మాణానికి 5 వేల విరాళం
### మాజీ జడ్పిటిసి గుర్రాల లావణ్య మల్లేశం ఔదార్యం



**సుల్తానాబాద్,అక్టోబర్ 11(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని పూసాల సుభాష్ నగర్ గణేష్ మండప భవన నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి గుర్రాల లావణ్య మల్లేశం 5 వేల రూపాయల విరాళం అందజేశారు. గత 48 సంవత్సరాలుగా సుభాష్ నగర్ వారు వినాయకుని ఏర్పాటు చేయడాన్ని గుర్రాల మల్లేశం అభినందించారు. అదే మండపంలో మొట్టమొదటిసారిగా దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని దుర్గాదేవి విగ్రహాన్ని దాత మేర్గు జ్యోతి యాదగిరి సహకారంతో అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పారు. మాజీ జడ్పిటిసి మల్లేశం దుర్గాదేవి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రాల మల్లేశంమాట్లాడుతూ తల్లి దీవెనలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ఆర్థికంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ గణేష్ మండప ఉత్సవ కమిటీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పి ఏ రమేష్ జన్మదిన వేడుకలు
### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్,అక్టోబర్ 11(జనంసాక్షి) : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిఏ రమేష్ జన్మదిన వేడుకలను పలువురు ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజ కవర్గం లోని పలువురు ప్రజాప్రతినిధులు రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## రాం లీలా ను విజయవంతం చేయండి



**చొప్పదండి ,అక్టోబర్ 11 (జనం సాక్షి)**విజయదశమి నీ పురస్క రించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామ్ లీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటకం మహేష్ ఉత్సవ సమితి సభ్యులు పిలుపునిచ్చారు చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో రామ్ లీలా కార్యక్రమం ఏర్పాట్లను వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకై భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా రాధా మనోహర్ దాస్ , రామబాణం సంధించిచండానికి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమురి రమేష్,నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, దండె సత్యానందం, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, ఇప్పన పెల్లి రాజేశం, మోలుమురి రాజేశం, రొడ్డవేని రాజు, పిట్టల రఘు, బ్రహ్మణపెల్లి నాగరాజు, బొమ్మిడి రాజేందర్, గాజుల రాజు, పాకాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ కి ఆర్థిక సహాయం అందచేత



**రామగిరి, జనం సాక్షి:**సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో శ్రీజ ఇన్ఫ్రా లో పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వేల్పుల సతీష్ కి రూ.12200/- ఆర్థిక సహాయంను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్ అందచేశారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వేల్పుల సతీష్ తండ్రి ఇటీవల మృతి చెందారు. తోటి సెక్యూరిటీ సిబ్బంది తమ వంతు సహాయంగా రూ.12200/-లను జమా చేసి అందచేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ పుట్టపాక రాజయ్య, జమేదార్లు తోట రాజేశం, ఐ.ఓదెన్న, ఫిట్ సెక్రెటరీ సిహెచ్.శ్రీనివాస రాజు, నూనె కొమురయ్య, కట్కూరి సురేష్, ఎడమల్ల రవి, సూపర్వైజర్ కలవేన సదానందం, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది కుంట విజయ్, జంజర్ల శ్రీకాంత్, సాగర్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపం వద్ద టీటీడీ లక్ష కుంకుమపూజ



సుల్తానాబాద్,అక్టోబర్ 11(జనంసాక్షి) : మండలం లోని కనుకుల గ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో దుర్గ మాతమండపం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమము తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాచంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల లో జరిగే కార్యక్రమాలలో కొన్ని మారుమూల గ్రామాలైన దేవాలయాల్లో నిర్వహించాలని సదుద్దేశంతో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ మనగుడి కార్యక్రమం ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే కనుకుల గ్రామం ఆంజనేయ స్వామి ఆలయం లో దుర్గా మండపం వద్ద లక్ష కుంకుమార్చన కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ సహకారంఅందించినందుకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి పూజా కార్యక్రమానికి లక్ష్మీ అమ్మవారి విగ్రహంతో పాటు పూజా సామాగ్రి ప్రసాదం పూజలో కూర్చున్న వారికి అందించడం జరిగిందని కుంకుమ పూజ అర్చకులు కందూరి వాసు మహిళలచే గణపతి పూజ కలశపూజ అనంతరం కుంకుమ పూజ అష్టోత్తర శతనామాలతో మహిళల ప్రతి ఒక్కరితో అష్టోత్తర నామాన్ని పలికిస్తూ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అమ్మవారి మూల మంత్రాన్ని కూడా మననం చేశారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి గుర్తొచ్చే విధంగా స్వయంగా అమ్మవారే కూర్చుందా అనే విధంగా అలంకరణ చేయడం జరిగింది శరన్నవరాత్రి ఉత్సవాలను కొమ్మిడి వెంకట్రాంరెడ్డి దగ్గరుండి ప్రతి కార్యక్రమం సక్రమంగా జరిగేలా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అక్కడున్న వాలంటరీ వ్యవస్థను సక్రమంగా నిర్వహిస్తున్న అర్చకులు వాసు కు ధన్యవాదాలు తెలిపారు. ాార్యక్రమంలో బిజెపి అర్జున్ రావు ,పలువురు పాల్గొన్నారు.

## ముందస్తు దసరా శుభాకాంక్షలు
### తెలిపిన ఎస్సై శివకుమార్



**గంభీరావుపేట అక్టోబరు 11 జనం సాక్షి** గంభీరావుపేట మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ పండగ మంచి వాతావ రణంలో జరుపుకోవాలని దసరా పండగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదు ఒకవేళ మద్యం తాగి నడిపితే కేసులు నమోదు చేస్తామని మరియు లైసెన్సు లేకున్నామైనర్లకు పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే మీద కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## ఏ ఐ టి యు సి, ఐ ఎన్ టి యు సి
### ఆధ్వర్యంలో రామలీల కార్యక్రమం



**జనం సాక్షి: రామగిరి:** రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో రామలీల కార్యక్రమం ఏ ఐ టి యు సి మరియు ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆర్.జి.3 ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున సెంటినరీ కాలనీ సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు మరియు పరిసర గ్రామ ప్రజలు వారి కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి కోరారు.

## ముగిసిన శ్రీదేవి భాగవత ప్రవచనము



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (జనం సాక్షి)** వివేకానంద యువజన సమాఖ్య ఆధ్వర్యంలో 20వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ కృష్ణానంద స్వాములు దేవీ నవరాత్రుల భాగంగా దేవి భగవంత ప్రవచనం కార్యదర్శి భరత్ ఆహ్వానం మేరకు అమ్మ దీక్షపరులను ఉద్దేశించి 20 మంది స్వాములకు అమ్మవారి మణిద్వీప వర్ణన మహా మణిదీప్ మహిమను ప్రబోధిస్తూ. మనసు బుద్ధి అమ్మ స్వరూపమని భువనేశ్వరి సంకల్పంతో సృష్టి నిర్మాణమైనదని పరాశక్తి మహిమను తెలుసుకున్న వారికి అమ్మవారి దయ ఉంటే అన్ని సమకూర గలవని తెలియజేశారు.. మచ్చేందర్ శర్మ ఆధ్వర్యంలో మహా పూజ కార్యక్రమంతో ముగిసింది

## మామిడిపల్లిలో ముఖద్వారం ప్రారంభించిన వీడీసీ



**ఆర్మూర్,అక్టోబర్ 11(జనం సాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో అనంత ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే ముఖద్వారాన్ని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. రూ. 10 లక్షలతో హంగులతో భారీ ముఖద్వారాన్ని నిర్మించారు. ముఖద్వారం పై ఆంజనేయ స్వామి, వినాయకుడు, శివలింగాన్ని ఏర్పాటు చేసి కమిటీ ప్రతినిధులు పూజలు చేశారు. విడిసి సభ్యులు గుమ్మడికాయను కొట్టి ముఖద్వారాన్ని ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆకుల లక్ష్మణ్,భూమేని రవి,లక్కారం శ్రీనివాస్, సిరిపురం రాజన్న, సాజిద్ మాట్లాడుతూ ఈ ముఖద్వారం ఏర్పాటు చేయడం వలన గ్రామానికి వెళ్లడానికి నూతన మార్గం భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. గ్రామానికి ముఖద్వారం చిహ్నంగా మారిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కవిత కాశీరాం, సంగీత రాము, వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ వేడుకలు



**పిట్లం,అక్టోబర్11,(జనం సాక్షి)** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించి 100సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రములో ఘనంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిం చారు .శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా దసరా ఉత్సవాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సేవక్ సంఘ్ ప్రముఖుడు విభాగ్ సహదర్మ జాగరణ ప్రముఖ్ కోట రాజులు కార్యక్రమ విశిష్టతను తెలిపారు. ప్లాస్టిక్ నిషేధించాలని, చెట్లను పెంచి పర్యావరణాన్ని రక్షించాలి అని అన్నాడు .ఈకార్యక్రమంలో ఖండ కార్యనిర్వహక రాజగిరి మహేష్,ఖండ శరీరక్ ప్రముఖ్ చి అంబదాస్,ప్రియతమ స్వయం సేవకులు పాల్గొన్నారు.

## వేడుకగా దేవి శరన్నవరాత్రులు
### చండికా పరమేశ్వరి అలంకరణలో అమ్మవారు

**పిట్లం,అక్టోబర్11,(జనం సాక్షి)** మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు జగదీష్ తెలిపారు. శుక్రవారం దేవి నవరాత్రులు చివరి రోజు కావడంతో అమ్మవారు చండికా పరమేశ్వరి మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే పల్లకిసేవ కార్యక్రమం నిర్వహించామని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.